https://www.sreechakranews.com
# శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
సంపుటి 7 | సంచిక 322 | కర్నూలు | శనివారం, 6 ఏప్రిల్ 2024 | పేజీలు 08 | వెల రూ. 5,00
Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## పాంచ్ నాయ్, పచ్చీస్ గ్యారెంటీ

కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
పంటలకు కనీస మద్దతు ధరలు
వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు
మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు
దేశవ్యాప్తంగా కులగణన నిర్వహణ
విద్యారుణాల రద్దుకు నిర్ణయం
పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు
ప్రతి పేద కుటుంబానికి ఏటా లక్ష నగదు బదిలీ
యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన
రిజర్వేషన్లపై 50శాతం పరిమితి తలగింపు
రైల్వేల ప్రైవేటీకరణ నిలిపవేత..అగ్నిపథ్ రద్దు
ఎలక్టోరల్ బాండ్స్, పెగాసస్, రఫేల్ అంశాలపై పూర్తి స్థాయి విచారణ




**న్యూఢిల్లీ, ఏప్రిల్5(శ్రీచక్ర) :**
ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చింది. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగే లక్ష్యంతో ఆకర్శణీయమైన, ఆచరణసాధ్యమైన హామీలను పొందుపర్చిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 48 పేజీలతో కూడిన మ్యానిఫెస్టోను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో కలిసి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది. 3


## కవితను ప్రశ్నించనున్న సీబీఐ

### అనుమతించిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ, ఏప్రిల్5(శ్రీచక్ర) :**
ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు వరుసగా చిక్కులు తప్పడం లేదు. మనీ లాండరింగ్ చేశారంటూ ఈడీ అరెస్టు చేసి జైల్లో పెట్టింది. ఇప్పుడై జైల్లో ఉన్న కవితను ప్రశ్నిస్తామంటూ సీబీఐ రంగంలోకి వచ్చింది. తమకు అనుమతి కావాలని ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేసింది. పిటిషన్ ను విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇంటరాగేట్ చేయడానికి లేదా స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి అనుమతి కావాలని సీబీఐ ఆ పిటిషన్‌లో పేర్కొంది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. తీహార్ జైల్లోనే కవితను సీబీఐ అధికారులు ప్రశ్నించనున్నారు.

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

- రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు
- ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి



భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవసారి కూడా రెపో రేటును మార్చలేదు. రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. రెపో రేటు యథాతథంగా ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థికవృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. - ముంబై, శ్రీచక్ర

## శాంతి స్వరూప్ కన్నుమూత



తొలి తెలుగు న్యూస్ రీడర్గా ప్రఖ్యాతి
సీఎం రేవంత్, కేసీఆర్ సంతాపం

## బీజేపీ నేతలకు మతిభ్రమించింది

### కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు

**హైదరాబాద్, ఏప్రిల్5(శ్రీచక్ర) :**
భారతీయ జనతా పార్టీ నేతలకు మతి భ్రమించినట్లుందని మాజీమంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ నాయకులకు మతిమరుపు ఎక్కువై పోయినట్లుందన్నారు. అసలు వారు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు. నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అడ్డంగా బుక్కవుతున్నారు. సోషల్ మీడియాలో నవ్వుల పాలవుతున్నారు బీజేపీ నాయకులు. సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ మన దేశ ప్రధానులని ఓ ఇద్దరు బీజేపీ లీడర్స్ పేర్కొన్నారు. వీరి అజ్ఞానానికి దేశ ప్రజలందరూ నివ్వెరపోతున్నారు. ఇక ఆ ఇద్దరు బీజేపీ లీడర్స్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నార్త్‌కు చెందిన ఓ బీజేపీ అభ్యర్థేమో సుభాష్ చంద్రబోస్ మన దేశ ప్రథమ ప్రధాని అని అంటారు. దక్షిణాదికి చెందిన మరో బీజేపీ నాయకుడేమో మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు.

ఇలాంటి వారంతా ఎక్కడ డిగ్రీలు చేశారని వ్యంగ్యంగా కేటీఆర్ ప్రశ్నించారు. భారతదేశ ప్రథమ ప్రధాని సుభాష్ చంద్రబోస్ అని ఓ టీవీ ఇంటర్వ్యూలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కంగనా రనౌత్ పేర్కొన్నారు. మరో బీజేపీ ఎంపీ అభ్యర్థి కే అన్నామలై ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలను విన్న నెటిజన్లు వీరిద్దరూ వాట్సాప్ యూనివర్సిటీ స్టూడెంట్స్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరు నేతలు మాట్లాడిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## ఇండియా కూటమిదే ఘన విజయం




ప్రధాని ఎవరన్నది ఫలితాల తరవాతే నిర్ణయం
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పష్టీకరణ 2

## హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలి

అందుకు జగనన్నను ఓడించాల్సిందే
హత్యకేసు నిందితుడికే మళ్లీ కడప టిక్కెట్
అందుకే తాను కడప బరిలో నిలిచాను
ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన వైఎస్ షర్మిల
కాంగ్రెస్‌లో చేరిన కిల్ల కృపారాణి కుటుంబం 3



# అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయాయి

**కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు**
**ఇక మరోమారు ఓటేసే ధైర్యం ప్రజలు చేయరు**
**బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
**పార్టీ నేతల సమావేశంలో హరీష్ రావు**

**హైదరాబాద్, ఏప్రిల్5(శ్రీచక్ర) :**

తెలంగాణ ప్రజల పరిస్థితి అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థికి మద్దతుగా మెదక్ నియోజకవర్గం పాపన్నపేటలో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశారన్నారు. ఒకసారి మోసపోయారు.. మళ్లీమళ్లీ మోసపోతారా అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ వాళ్లు నట్టేట ముంచారన్నారు. డిసెంబర్ 9న రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. ఇప్పటికీ దిక్కులేదని, అప్పు కట్టాలని రైతులకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని గుర్తు చేశారు. రూ. 2లక్షలు రుణమాఫీ కానివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని కోరారు. ధాన్యం క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదని, పక్కపార్టీ వాళ్ల ఇండ్ల చుట్టు రేవంత్‌రెడ్డి తిరుగుతున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రైతులను గాలికి వదిలేసిండని.. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చురుకు పెడితేనే కాంగ్రెస్ దారికొస్తుందన్నారు. మేం రైతుబంధు ఇస్తామంటే ఎన్నికల కమిషన్‌కు కంప్లయింట్ చేసి ఆపిందని.. రైతుబంధు దుక్కికో.. నాటుకో ఉపయోగపడే డబ్బులు పంట కోతకొచ్చినా రైతుబంధు రాలేదన్నారు. రైతుబంధు కోసం మేం ఉంచిన డబ్బులు కాంగ్రెస్ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని.. కాంగ్రెస్ పాలనలో కరెంటు మోటర్లు కాలిపోతున్నాయని తెలిపారు. రైతు భరోసా రూ. 15వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడంటే అప్పుడు నీళ్లిచ్చామని.. రెండు పంటలు పండించుకునేలా కేసీఆర్ నీళ్లిచ్చారన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో నీళ్లు తగ్గి కన్నీళ్లు పెరిగినయన్నారు. రూ. 4వేలు పెన్షన్ ఇచ్చే వరకు రేవంత్‌కు అవ్వాతాతల కాళ్లు వత్తాలన్నారు. జనవరి నెల పెన్షన్ రేవంత్ సర్కారు ఎగ్గొట్టిందని.. అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే వాళ్ల అబద్దాలను ఆమోదించినట్లేనన్నారు. ఆడబిడ్డల ఖాతాల్లో ప్రతినెలా రూ. 2500 వేస్తామని రేవంత్ మోసం చేశారని.. కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలు అమలు చేస్తారని చెప్పారు. కల్యాణలక్ష్మి లక్షకు తోడు తులం బంగారం ఇస్తానని, నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4వేలు ఇస్తామని రేవంత్ మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పలేదని అసెంబ్లీలో మంత్రి భట్టి అబద్దాలాడరన్నారు. కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలకు రేవంత్ నియామకపత్రాలు ఇచ్చారన్నారు. చదువుకునే అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామని మోసం చేశారని.. ఇన్ని మోసాలు చూసినంక కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే వరకు వెంటాడుతామన్నారు. దుబ్బాక ప్రజలను బీజేపీ రఘునందన్‌రావు మోసం చేశారన్నారు. రఘునందన్‌రావుని దుబ్బాక ప్రజలు బండకేసి కొట్టారన్నారు. పదేళ్లలో సామాన్యులకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ పాలనలో పెట్రోల్, డీజిల్, అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగాయని.. రాముడి పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

# ఇండియా కూటమిదే ఘన విజయం

**కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ, ఏప్రిల్5(శ్రీచక్ర) :**

అందరి అంచనాలు తప్పుతాయని, ఇండియా కూటమి గన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని ఎవరన్నది కూటమి నేతలు నిర్ణయిస్తారని అన్నారు. మీడియా ప్రచారం చేస్తున్నట్లుగా బిజెపి గెలుపు అసాధ్యమని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్న శక్తులకు, వాటిని పరిరక్షించేందుకు నడుం బిగించిన శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమే 2024 లోక్‌సభ ఎన్నికలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల తర్వాతే 'ఇండియా' కూటమి ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. శుక్రవారంనాడిక్కడ పార్టీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన అనంతరం రాహల్ మాట్లాడుతూ, మీడియా ప్రచారం చేస్తున్నట్టు కాకుండా చాలా పోటీపోటీగా ఈ ఎన్నికలు ఉండనున్నాయని, ఎన్నికల్లో ఇండియా' కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2004లోనూ 'ఇండియా షైనింగ్' అంటూ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రచారం చేశారని, అయితే అప్పటి ఎన్నికల్లో ఎవరు గెలిచారో అందరికీ తెలిసిందేనని, బీజేపీ ఓటమి చవిచూస్తే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. సైద్ధాంతిక పరమైన ఎన్నికలు గానే 'ఇండియా' కూటమి ఈసారి ఎన్నికల బరిలోకి దిగుతోందని, ఎన్నికల తర్వాతే ప్రధానమంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో పలు కీలకాంశాలు చోటుచేసుకున్నాయి. 'పాంచ్ న్యాయ్' సూత్రం ఆధారంగా ఒక్కోన్యాయ్ కింద ఐదు హామీలు చొప్పున మొత్తం 25 హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. రైతు న్యాయం, మహిళా న్యాయం, యువత న్యాయం, కార్మిక న్యాయం, భాగస్వామ్య న్యాయం వంటి ఐదు న్యాయ్‌లు ఇందులో ఉన్నాయి. పేద మహిళలకు ఏటా లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వ కొత్త ఉద్యోగాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు, కులగణన నిర్వహించడం, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని రద్దు చేయడం, రైతులకు కనీస మద్దతు ధర, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు, కార్మికులకు ఆరోగ్యంపై హక్కుల కల్పన వంటి హామీలు ఇందులో ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19తో మొదలై ఏడు విడతల్లో పూర్తి కానున్నాయి.

# దేశాన్ని అదోగతి పాలుచేసిన మోడీ జోడీ

**రైతులను మోసం చేసి పొలంబాట పట్టిన కేసీఆర్**
**నకిరేకల్ ఎమ్మెల్యే విమర్శలు**

**నల్గొండ, ఏప్రిల్5(శ్రీచక్ర) :**

ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా జోడి కలిసి దేశాన్ని అధోగతి పాలు చేశారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా వికాస్ భారత్ అంటూ అబద్దాలాడుతూ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శలు గుప్పించారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ కేసీఆర్ ఓట్ల కోసమే కరువు పర్యటనలు చేస్తూ దొంగ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతో కరువు రాలేదని ప్రజలకు కూడా తెలుసన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి.. కేసీఆర్ ఖాళీ గల్లా పెట్టెను మిగిల్చారని వేముల అన్నారు. బిడ్డను ఈడి వెంటాడుతుంది కొడుకును తండ్రిని ఫోన్ టాపింగ్ వేటాడుతుందని చెప్పారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని వేముల వీరేశం కోరారు.

# యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

**రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు**
**ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి**

**ముంబై, ఏప్రిల్5(శ్రీచక్ర) :**

భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవసారి కూడా రెపో రేటును మార్చలేదు. రెపో రేటును 6.5 శాతంగా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. రెపో రేటు యథాతథంగా ఉంచేందుకు ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థికవృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉందన్నారు. డిసెంబర్ 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం రెండు నెలల్లోనే 5.1 శాతానికి తగ్గినట్లు ఆయన చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకువచ్చే పక్రియలు కొనసాగుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. జీడీపీ అంచనాల గురించి కూడా శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. 2024-25 సంవత్సరానికి చెందిన జీడీపీ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. రిస్కులన్నీ ప్రస్తుతం సమతుల్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ బాండ్లు లేదా సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టడం మరింత సులువు కానుంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కొత్తగా ఓ మొబైల్ యాప్ అందుబాటులోకి రాబోతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో దీన్ని తీసుకురాబోతోంది. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడుల కోసం ఆర్‌బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీమ్‌ను 2021 నవంబర్‌లో ప్రారంభించింది. ఆర్‌బీఐ డైరెక్ట్ పోర్టల్ ద్వారా ప్రస్తుతం ప్రైమరీ, సెకండరీ మార్కెట్ ప్రభుత్వ సెక్యూరిటీల్లో మదుపు చేయొచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లు వేలంలో ఈ సెక్యూరిటీలను అమ్మడం/కొనడం చేయొచ్చు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులను మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంలో రిటైల్ డైరెక్ట్ పోర్టల్‌కు సంబంధించిన మొబైల్ అప్లికేషన్‌ను తీసుకురానున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. పరపతి విధాన నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఈ విషయాన్ని తెలియజేశారు. యాప్ సిద్ధమవుతోందని, త్వరలోనే అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ నుంచి రూ. 14.13 లక్షల కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో తొలి అర్ధభాగంలోనే రూ. 7.5 లక్షల కోట్లు సేకరించాలనుకుంటోంది. మరోవైపు సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని మరింత విస్తృత పరచాలన్న ఉద్దేశంతో ఆర్‌బీఐ మరో నిర్ణయం తీసుకుంది. నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లూ డిజిటల్ కరెన్సీ వాలెట్‌ను అందించే సదుపాయం తీసుకొస్తోంది. ప్రస్తుతం రిటైల్, హోల్‌సేల్ విభాగంలో బ్యాంకులు పైలట్ ప్రాజెక్టుగా ఈ సేవలను అందిస్తున్నాయి. సీబీడీసీ- రిటైల్ వినియోగాన్ని మరింత పెంచాలన్న ఉద్దేశంతో నాన్ బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లు కూడా సీబీడీసీ వాలెట్లను అందించనున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. ఇందుకు అవసరమైన మార్పులు చేయబోతున్నట్లు చెప్పారు. భారతదేశ విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 645.6 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, 29 మార్చిన ఈ రికార్డ్ సాధ్యమైంది. కొంతకాలం క్రితం, మన దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వల గురించి ఆందోళనలు ఉన్నాయి. అయితే ఆర్‌బీఐ ఈ సమస్యపై నిశితంగా దృష్టి పెట్టి పరిష్కరించింది. కేంద్ర బ్యాంక్‌పై ఉన్న విశ్వాసాన్ని కొనసాగించింది.

## రైతులు ధైర్యంగా ఉండాలి

**ఎండిన పంటపొలాలు పరిశీలించిన కేసీఆర్**

**కరీంనగర్, ఏప్రిల్5(శ్రీచక్ర) :**

రైతులు ధైర్యంగా ఉండాలని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రైతన్నలకు పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా రూరల్ మండలం ముగ్ధుంపూర్‌లో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పొలాలకు నీటి సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు గులాబీ దళపతి ముందు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందవుతుందని తెలిపారు. గత సంవత్సరం నీరు సంవృద్ధిగా ఉండేదని.. వరి కోత కోసేందుకు ఇబ్బందయ్యేదని పేర్కొన్నారు. ఇప్పుడు పొలమంతా ఎండిపోయింది.. ఒకసారి వాగులోకి నీళ్లిస్తే రైతులందరు బతుకుదురని చెప్పారు. పోయిన సంవత్సరం మండుటెండల్లో కూడా చెక్‌డ్యామ్‌లు మత్తడి పోశాయని.. ఈ సంవత్సరం చుక్కా లేకుండా అడుగంటి పోయాయని మరో రైతు తెలిపారు. స్పందించిన కేసీఆర్ రైతులకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు. రైతులకు బీఆర్ఎస్ మద్దతు ఉంటుందని తెలిపారు.

# హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలి

## అందుకు జగనన్నను ఓడించాల్సిందే
## హత్యకేసు నిందితుడికే మళ్లీ కడప టిక్కెట్
## అందుకే తాను కడప బరిలో నిలిచాను
## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన వైఎస్ షర్మిల
## కాంగ్రెస్‌లో చేరిన కిల్ల కృపారాణి కుటుంబం

**కడప, ఏప్రిల్5(శ్రీచక్ర) :**

ఏపీ అభివృద్ధి చెందాలన్నా.. హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలన్నా జగనన్నను ఓడించాలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. మాజీ మంత్రి వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తికే మళ్లీ వైకాపా టికెట్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హంతకులను కాపాడుకునేందుకే సీఎం పదవిని జగన్ వాడుకుంటున్నారని విమర్శించారు. వైఎస్ఆర్ జిల్లా కాశినాయన మండలం అమగంపల్లిలో బస్సు యాత్రను ఆమె ప్రారంభించారు. వివేకానందరెడ్డి కుమార్తె సునీత, కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు. బస్సు యాత్ర సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఐదేళ్లు సీఎంగా ఉన్నారని.. కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారన్నారు. రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేశారని చెప్పారు. ప్రత్యేకహోదా తీసుకొస్తానని ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చెప్పిన జగన్.. అధికారంలోకి వచ్చాక భాజపాకు తాకట్టు పెట్టారని ఆక్షేపించారు. 'హోదా' వచ్చి ఉంటే రాష్ట్రానికి పరిశ్రమలు వచ్చి ఉండేవి. రాజధాని లేదు.. పోలవరం పూర్తికాలేదు.. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధీ జరగలేదన్నారు. కడపలో స్టీల్ ఎ÷-లాంట్‌పై ఒక్క అడుగూ ముందుకు పడలేదని.. వైఎస్ఆర్ ఉండి ఉంటే అది పూర్తయ్యేదని చెప్పారు. ప్రజల భవిష్యత్ బావుండాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్నో అద్భుత పథకాలను తీసుకొచ్చారని షర్మిల అన్నారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం, ఫీజు రీయింబర్స్ మెంట్, రుణమాఫీ వంటి ఎన్నో పథకాలను అమలు చేశారని కొనియాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పిన జగన్... అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రయోజనాలను బీజేపీకి తాకట్టు పెట్టారని విమర్శించారు. ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు వచ్చి ఉండేవని చెప్పారు. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని... పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదని విమర్శించారు. కడప స్టీల్ ఎ÷-లాంట్ పై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఉంటే అన్నీ పూర్తయ్యేవని చెప్పారు. కడప పార్లమెంట్ స్థానం నుంచి నేను పోటీ చేయడానికి కారణం.. వివేకాను హత్య చేయించిన వారికే మళ్లీ ఎంపీ టికెట్ ఇవ్వడమేనని అన్నారు. హంతకులను కాపాడేందుకు అధికారాన్ని వాడుతున్నారు. ఇది దుర్మార్గం కాదా? హంతకులు చట్టసభలకు వెళ్లకూడదు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నా. ఒక వైపు రాజశేఖర్‌రెడ్డి బిడ్డ.. మరోవైపు వివేకాను హత్య చేయించిన అవినాష్ ఉన్నారు. ధర్మం కోసం ఒకవైపు నేను.. మరోవైపు డబ్బుతో అధికారాన్ని కొందామనుకునే వ్యక్తి. ఎవర్ని గెలిపించాలనేది ప్రజలే నిర్ణయించాలని షర్మిల అన్నారు. ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ షర్మిలను ప్రజలంతా దీవించాలని వివేకా కుమార్తె సునీత కోరారు. తన తండ్రిని చంపిన వాళ్లకు, షర్మిలకు మధ్య పోటీ జరుగుతోందన్నారు. ఆమెను ఎంపీగా చేయాలనేది వివేకా చివరి కోరికని.. దాన్ని నెరవేర్చాలన్నారు. అవినాష్‌రెడ్డిని ఓడించాలని ఆమె పిలుపునిచ్చారు. ఇటీవల వైకాపాకు రాజీనామా చేసిన కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆమె భర్త రామ్మోహన్‌రావు కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా వేసి షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్, వైకాపా కోసం ఎంతో కష్టపడ్డానన్నారు. ఉత్తరాంధ్రలో పార్టీని నిలబెట్టానని.. అలాంటి తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 'మాకు వైఎస్ఆర్ దేవుడు. కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. షర్మిలలో వైఎస్ఆర్‌ను చూస్తున్నాం. ఆమె నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తుంది. జగన్ ఒక నియంత.. ఆయన్ను గద్దె దించాలి. కడప ఎంపీగా షర్మిలకు అవకాశం కల్పించాలి' అని కృపారాణి అన్నారు.

# పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ

## కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల
## పంటలకు కనీస మద్దతు ధరలు
## వ్యవసాయ పరికరాలపై జిఎస్టీ రద్దు
## మహిళలకు ఉద్యోగాల్లో 50శాతం రిజర్వేషన్లు
## దేశవ్యాప్తంగా కులగణన నిర్వహణ
## విద్యారుణాల రద్దుకు నిర్ణయం
## పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు
## ప్రతి పేద కుటుంబానికి ఏటా లక్షనగదు బదిలీ
## యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన
## రిజర్వేషన్లపై 50శాతం పరిమితి తలగింపు
## రైల్వేల ప్రైవేటీకరణ నిలిపవేత..అగ్నిపథ్ రద్దు
## ఎలక్టోరల్ బాండ్స్, పెగాసస్, రఫేల్ అంశాలపై పూర్తి స్థాయి విచారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్5(శ్రీచక్ర) :**

ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చింది. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగే లక్ష్యంతో ఆకర్శణీయమైన, ఆచరణసాధ్యమైన హామీలను పొందుపర్చిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 48 పేజీలతో కూడిన మ్యానిఫెస్టోను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో కలిసి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది. ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన పార్టీ మొత్తానికి హామీలను ప్రకటించింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఈ మేనిఫెస్టోని విడుదల చేసింది. మొత్తం 25 హామీలు వెల్లడించింది. సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలు చేర్చింది. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్‌టీ మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేస్తామని తెలిపింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని చేర్చింది. యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోని రూపొందించింది కాంగ్రెస్. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది. దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50 శాతం పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50 శాతం పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది. . ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్‌టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ రద్దు చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ. 4 వందలు ఇస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలను పొందుపరిచారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడారు. మా మేనిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నాం. దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయి. 'యువ న్యాయ్' కింద ప్రతి విద్యావంతుడికి అప్రంటీస్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తాం. దీని కోసం ఒక్కొక్కరిపై రూ.లక్ష వెచ్చిస్తాం. 'మహిళా న్యాయ్' కింద పేద ఇంటి ఆడవారికి ఏటా రూ.లక్ష సాయం చేస్తాం. 'కిసాన్ న్యాయ్' కింద రైతులకు రుణమాఫీ, ఎంఎస్‌పీ చట్టాలకు హామీ ఇస్తున్నాం. 'శ్రామిక్ న్యాయ్' కింద ఉపాధి హామీ పథకంలో కనీసం రూ.400 వేతనం ఇస్తాం. 'హిస్సేదార్ న్యాయ్'లో సామాజిక, ఆర్థిక సమానతల కోసం జాతీయ జనగణన చేపడతాం. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. కేవలం ప్రజల స్థితిగతులపై అవగాహన కోసమే చేపడుతున్నాం. రాష్ట్రాలకు అందాల్సిన నిధులను ఇస్తాం. 'రక్షా న్యాయ్' కింద విదేశీ వ్యవహారాల్లో కూడా మార్పులు తీసుకొస్తాం. మేం చేయగలిగిన అంశాలనే మేనిఫెస్టోలో చేర్చామని అన్నారు. మోదీ హయాంలో ఒక్కటైనా పెద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చారా..? కేవలం తిట్లు తప్పితే ఆయన పాలనలో మరేమీ వినలేదు. విపక్ష నేతలను జైళ్లలో పెడుతున్నారు. ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలేదు. మా పార్టీపై రూ.3,500 కోట్ల జరిమానాలు విధించారు. నేడు మాపై జరిగినవి.. రేపు మీడియాపై జరగవచ్చు. దేశ ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ప్రజలు ఏకమై పోరాడి మోదీని గద్దె దించాలి. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ హామీలును వారి వద్దకు చేర్చాలి. అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని భాజపా మమ్మల్ని నిందిస్తోంది. గత పదేళ్లలో అన్ని రకాల న్యాయాలు ప్రజలకు అందలేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయకపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతోందన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపర్చారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మేనిఫెస్టోను సిద్ధం చేసినట్లు తెలిపారు. 'వర్క్, వెల్త్, వెల్ఫేర్'(ఉద్యోగాలు, సంపద, సంక్షేమం)ను ప్రజలకు అందిస్తామన్నారు. యూపీఏ తొలి విడత పాలనలో 8.5 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పదేళ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చిందని.. 2024లో అధికారం చేపట్టాక మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని చిదంబరం పేర్కొన్నారు. మార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు చేస్తాం. ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది. మైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు ఇస్తాం. తప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టాన్ని సవరిస్తాం అని వెల్లడించారు.

email: sreechakratelugu@gmail.com

## చంద్రబాబును విమర్శించే స్థాయి బాలనాగిరెడ్డికి ఎక్కడిది : టీడీపీ నేత నరవ



**పెద్దకడబూరు, ఏప్రిల్ 05 (శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత చంద్రబాబును విమర్శించే స్థాయి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి లేదని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పెద్దకడబూరులోని ఆయన స్వగృహం నందు టీడీపీ మండల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమాకాంతరెడ్డి మాట్లాడుతూ తారాపురంలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది చంద్రబాబు అన్న విషయం మరచినట్లు ఉన్నారని ఎద్దేవా చేశారు. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన చందంగా ఎమ్మెల్యే తీరు ఉందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో మంత్రాలయం పీఠంపై టీడీపీ జెండా ఎగుర వేస్తామని, బీసీల సత్తా ఏమిటో వైసీపీకి రుచి చూపిస్తామని తెలిపారు. ప్రతి కార్యకర్త టీడీపీ విజయానికి సైనికుల్లా పని చేసి బలవంతుడను, నన్నెవరూ ఏమీ చేయలేరని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఓటమిని శాసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు నరసన్న, వీరేష్ గౌడ్, గోనుమాను నరసన్న, ముక్కన్న, రాముడు, నర్సిరెడ్డి, సత్యన్న, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ బీ ఆర్ రెడ్డి నగర్ కి చెందిన 70 కుటుంబాలు గౌరు దంపతుల సమక్షం లో వైసీపీ నుండి టీడీపీ లోకి చేరిక...





**కల్లూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

కల్లూరు అర్బన్ 28 వ వార్డ్ బీ ఆర్ రెడ్డి నగర్ కి చెందిన వైసీపీ ముఖ్య కుటుంబాలు జయమోహన్ రెడ్డి,రమణమ్మ, వసంతి, వేంకటేశ్వరమ్మ,తో పాటు 70 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీ లోకి గౌరు చరిత వెంకట రెడ్డి దంపతుల సమక్షం లో చేరడం జరిగింది. వీరందరికీ గౌరు దంపతులు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి, స్వాగతం పలుకుతూ, శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో చేరినవారు శ్రీనివాసులు, రవి,అనిల్,భాను, సురేష్,రవి,అనిల్,సురేష్, శంకర్,ఏళ్ల రాజు,శేఖర్,శేషమ్మ, వెన్నెల,సుచిత్రమ్మ, చేరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు టీడీపీ,జనసేన,బిజెపి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో పొత్తులో ఉన్నప్పుడే ముస్లింలకు సంక్షేమ పథకాలు అందించాం

- **టిడిపి అభ్యర్థి టి.జి భరత్**

**కర్నూలు, ఏప్రిల్ 5(శ్రీచక్ర) :**

కర్నూలు నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తీరాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని బుధవార పేటలో 14, 15, 16 వార్డుల ముస్లిం సోదర సోదరీమణులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలనలో కర్నూలు ప్రజల మంచి నీటి కొరతను తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఫలితంగా ఇప్పుడు ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎన్నికలు వస్తే చాలు బిజెపిని సాగుగా చూపి తమను ఓడించేందుకు ప్రత్యర్థి నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతారని మండిపడ్డారు. 2014 నుండి 2019 వరకు టిడిపి బిజెపి పొత్తు ఉన్నప్పటికీ ముస్లింల కోసం టిడిపి ఎంతో చేసిందని ఆయన గుర్తు చేశారు. బిజెపితో పొత్తు ఉన్నప్పటికీ రంజాన్ తోఫా ఇచ్చామని, ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వంలో రంజాన్ తోఫా ఇవ్వడం లేదన్నారు. ముస్లిం యువతుల వివాహాల కోసం దుల్హన్ పథకం అమలు చేశామని అప్పుడు కూడా బిజెపితో టిడిపి కలిసే ఉందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి నిబంధనలు పెట్టి అందకుండా చేసిందని ఆయన చెప్పారు. అందుకే ప్రతి ముస్లిం ఆలోచించాలన్నారు. ఎవరు మంచి చేస్తే వాళ్ళకి ఓటేయాలని భరత్ ముస్లింలకు సూచించారు. అనంతరం కార్పొరేటర్ జకియా అక్ సారి మాట్లాడుతూ మంచి వాళ్లకు మంచి చేయాలనే ఇస్లాం చెబుతుందన్నారు. మంచి పనులు చేసే టిజి భరత్ కి వచ్చే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించుకుందామని చెప్పారు. టిజి భరత్ ఎమ్మెల్యే అవ్వగానే ప్రతి వీధిలో బోరువేపించి నీటి కొరత లేకుండా చేయిస్తానని ఆమె అన్నారు. కుల మతాలకు అతీతంగా సామూహిక వివాహాలు చేసిన ఘనత ఒక టీజీ కుటుంబానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయకుమారి, టిడిపి నేతలు అబ్బాస్, రామాంజనేయులు, బాబ్జి, జనసేన నాయకురాలు రేఖ తదితరులు పాల్గొన్నారు.



## విఐపి లేఖలకు టిటిడి బ్రేక్

**సామాన్యుల దర్శనాలకు ప్రాధాన్యం**

**తిరుపతి,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**

వచ్చే మూడు నెలల్లో తిరుమలలో భక్తుల రద్దీ పెరుగుతుందని అంచనా వేస్తోంది టిటిడి. వచ్చే మూడు నెలల పాటు రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టిటిడి ఈవో ధర్మా రెడ్డి తెలిపారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని మీటింగ్ హాల్‌లో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం వేసవిలో ఏర్పాట్లపై వివరాలను వెల్లడించారు. వేసవిలో విఐపి బ్రేక్ దర్శనాన్ని రద్దు చేయాలని టిటిడి బోర్డు తీర్మానం చేసిందని.. తద్వారా సాధారణ భక్తుల దర్శనానికి ఎక్కువ సమయం ఉండేలా చూస్తామన్నారు. సాధారణ భక్తుల సౌకర్యార్థం సాధారణ భక్తులకు ఎక్కువ దర్శన వేళలు ఇస్తూ సిఫార్సు లేఖలపై విఐపి దర్శనాన్ని టిటిడి రద్దు చేసిందని తెలిపారు. క్యూ లైన్లు, కంపార్ట్‌మెంట్లు, బయట లైన్లలో వేచి ఉన్న భక్తులకు అన్నప్రసాదం, మజ్జిగ, అల్పాహారం, నిరంతరాయంగా పంపిణీ చేస్తామన్నారు. వైద్య సదుపాయాలు కూడా అందుబాటులో ఉంచుతామన్నారు. అలాగే తిరుమల మాడ వీధులు, నారాయణగిరి గా÷-డర్గ÷న్స్ వెంబడి కూల్ పెయింటింగ్స్ వేయించడంతో పాటుగా తాగునీరు పాయింట్లు వంటివి ఏర్పాటు చేస్తామన్నారు. అంతేకాదు ఎన్నికల కోడ్ కూడా అమల్లో ఉండటంతో టిటిడి సిఫార్సు లేఖల్ని అనుమతించడం లేదు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి.. కాబట్టి జూన్ 10 వరకు ఈ లేఖల్ని అనుమతించే అవకాశం ఉండదని సమాచారం.

## కెసిఆర్ అవినీతి సొమ్మును ప్రజలకు పంచుతాం

**కాళేశ్వరంపై సిబిఐ విచారణ కోరుతాం**


**విమర్శలకూ ఓ హద్దుండాలన్న మంత్రులు**

**హైదరాబాద్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**

కూతురు కల్వకుంట్ల కవిత జైలుకు పోయిందని కేసీఆర్ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ మీడియా సమావేశంలో కేసీఆర్ వ్యాఖ్యలపై కోమటి రెడ్డి స్పందించారు. కేసీఆర్ ఆస్తులపై విచారణ జరపాలని, ఆయన జైలుకు పోవడం ఖాయమని మంత్రి అన్నారు. కేసీఆర్ ఆస్తులు జప్తు చేసి జనాలకు పంచుతామని చెప్పారు. కాళేశ్వరం అవినీతిపై క్యాబినెట్ తీర్మానం చేసి సీబీఐ ఎంక్వైరీ కోరంతామని అవినీతిపై లెక్క తేల్చుతామని ఆరోపించారు. లక్ష అబద్దాలు ఆడి కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించారని కోమటి రెడ్డి విమర్శించారు. కుక్కలు, నక్కలు అని మాకు తీట్టొచ్చని కౌంటర్ ఇచ్చారు. డబుల్ బెడ్ రూమ్‌ల గురించి అడిగితే.. తనను శాసనసభ నుంచి బయటకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను తప్పు చేస్తే జైలుకు ఎందుకు పంపలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. తప్పు చేసినట్లు నిరూపిస్తే తానే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని ఆయన తేల్చి చెప్పారు. కేసీఆర్ అవినీతి అక్రమాలకు కాళేశ్వరం పరాకాష్టగా మారిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అధికారం పోయిందనే ఆవేదనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు.కాంగ్రెస్‌ని కొరికిసంపుతా అంటే ఏంటో కేసీఆర్ చెప్పాలని నిలదీశారు. ఆయన ఇష్టమున్నట్లు మాట్లాడితే తమ క్యాడర్ చూసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేశామని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. తుక్కుగూడ సభతో సత్తా చాటుతామని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయమని అన్నారు.

## 6 గ్యారెంటీలతో కర్నూలును అభివృద్ధి చేస్తా

- **బుధవారపేటలో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం**
- **వైసీపీని వీడి టిడిపిలో చేరిన యువకులు**



**కర్నూలు, ఏప్రిల్ 5(శ్రీచక్ర):**

రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే 6 గ్యారెంటీలు అభివృద్ధి చేసి కర్నూలును అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 16వ వార్డు బుధవారపేటలో టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ప్రజల వద్దకు వెళ్లి రానున్న ఎన్నికల్లో కర్నూల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఏపీలో టిడిపి, జనసేన, బీజేపీ కూటమి అధికారం చేపట్టబోతుందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందితే.. కర్నూలును తాను ముందుకు తీసుకెళతానని హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్లలో అన్ని ధరలు పెరిగిపోయి ప్రజలపై భారం పడిందన్నారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే తమ ప్రభుత్వం రావాల్సిందేనన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం, అభివృద్ధి అందాలన్న ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు సూపర్ 6 పథకాలు తీసుకొచ్చారన్నారు. దీంతో పాటు కర్నూలులో ఉన్న సమస్యలను దగ్గర నుండి చూసి తాను కూడా 6 గ్యారెంటీలు రూపొందించినట్లు పేర్కొన్నారు. వీటన్నింటినీ అమలుచేసి ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. టిడిపి వస్తే యువతకు భారీగా ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. ఇండస్ట్రియల్ జోన్ ఉన్న కర్నూలుకు తాను పరిశ్రమలు తీసుకొస్తానని టి.జి భరత్ చెప్పారు. వైసీపీ నాయకుడు స్థానికేతరుడన్నారు. కర్నూలు వాసినైన తనను గెలిపిస్తే ప్రజల అవసరాలు, ఆశలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి నిజమైన పరిపాలన అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయకుమారి, మాజీ కార్పొరేటర్లు రామాంజనేయులు, అబ్బాస్, బాబ్జి, క్రాంతి, జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్ పవన్, కార్యకర్తలు, బూత్ ఇంఛార్జీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం వైసీపీని వీడి యువకులు రంగ, ఓబులేసు, రాజు, తదితరులు టిడిపిలో చేరారు.

## దక్షిణాదిలో సత్తా చాటబోతున్నాం

**కర్నాటకలో 28 స్థానాలు గెల్చుకుంటాం**

**రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ) :**

ఈ లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణాదిలోని అయిదు రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో సైతం బీజేపీ తన సత్తా చాటుతోందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. దక్షిణాదిలో మొత్తం 130 లోక్‌సభ స్థానాలు ఉన్నాయన్నారు. వాటిలో మెజార్టీ స్థానాలు తమ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకుంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కర్ణాటకలో మొత్తం 28 లోక్‌సభ స్థానాలు గెలుచుకుంటామన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 370 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పెట్టుకొందని.. అందులో దక్షిణాదిలో గెలుచే స్థానాలే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఇక 2023లో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయినప్పటికీ.. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం విజయం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో జేడీఎస్‌తో పొత్తు పెట్టుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీంతో కర్ణాటకలో తమ స్థానం మరింత బలపడిందన్నారు. అయితే గతంలో తమిళనాడు, కేరళలో అంతగా స్థానాలు గెలుచుకో పోయినప్పటికీ.. ఈ సారి మాత్రం అధిక స్థానాల్లో బీజేపీ గెలుస్తుందన్నారు. అయితే ఎన్ని సీట్లు గెలుచుకుంటామని మాత్రం చెప్పలేమన్నారు. అయితే ఈ లోక్‌సభ ఎన్నికల్లో ప్రతీ రాష్ట్రంలో బీజేపీ స్థానాలను గెలుచుకొంటుం దన్నారు. దక్షిణాదిలో అంటే.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరీలలో కలిపి మొత్తం 130 లోక్‌సభ

# వైసీపీ నుండి రెడ్డి సామాజిక వర్గం టిడిపిలో చేరిక..!





- మారంరెడ్డిపల్లి పంచాయతీలో వైసీపీ ఖాళీ..!
- తెదేపా ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసీపీ నాయకులు..!

**ఉదయగిరి/సీతారామపురం, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

సీతారాంపురం మండలం మారం రెడ్డి పల్లి పంచాయతీ నుండి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. సీతారాంపురం మండలంలో రెండు రోజులుగా పల్లె పల్లె కు కాకర్ల కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాకర్ల సురేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలకు ఆకర్షితులై టిడిపి పార్టీలో చేరుతున్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అప్పుల పాలు అయిందని, రాజధాని లేని రాష్ట్రంగా తయారైందని వారు అన్నారు. గత 40 సంవత్సరాలుగా ఇక్కడున్న కుటుంబం పరిపాలనలో నియోజకవర్గం అట్టడుగున పడిపోయింది తెలిపారు.పురిటి గడ్డకు సేవ చేయాలన్న సంకల్పంతో విలాసవంతమైన జీవితాన్ని వదులుకొని సేవ చేస్తున్న కాకర్ల సురేష్ కు అండగా నిలవాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు అన్నారు. వైసిపి నాయకులకు కాకర్ల సురేష్ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. మండలం ,గ్రామ నాయకుల సహకారంతో మారంరెడ్డిపల్లిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని కాకర్ల సురేష్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో మాజీ సర్పంచ్ గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, బోయిళ్ళ నారాయణరెడ్డి, వంగపాటి రమణయ్య, బోయిళ్ళ వెంకట సుబ్బారెడ్డి, బోయిళ్ళ కృష్ణారెడ్డి బోయిళ్ళ రమణారెడ్డి, పబ్బులేటిపల్లి ఏడవ వార్డు నెంబర్ బి.పోలయ్య, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు, క్లస్టర్ఇంచార్జ్ వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగుయువత అధ్యక్షులు చింతల. శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ చెన్నకేశవులు, మారం రెడ్డి పల్లి సర్పంచ్ భారతీ చంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు కలివేల జ్యోతి,మాజీ ఎంపీపీ కె.జనార్దన్ రెడ్డి, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్నకుమార్, కరుణాకర్ రెడ్డి, జాషువా, గ్రామ నాయకులు కార్యకర్తలు బిజెపి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



**ఉదయగిరి/వింజమూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలంలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయము నందు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాకర్ల వెంకట్ బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కాకర్ల వెంకట్ మాట్లాడుతూ అణ గారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన సంఘసంస్కర్త,భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. దేశ స్వాతంత్ర ఫలాలు అన్ని వర్గాలకు అందేలాగా సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన నేతగా వర్ణించారు. ఉప ప్రధానిగా ఆయన సేవలు మరువలేనివి అని తెలిపారు. ఆయన జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు ఎన్నికల ప్రచారం






**ఏఎస్ పేట, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు ఏఎస్ పేట మండల వైసిపి నాయకుల ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో మమేకమై మండలంలోని జమ్మవరం పంచాయతీలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విరివిగా తిరిగి సాగాలంటే మళ్లీ మనమంతా కష్టపడి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు తెలిపారు. ఏ గడపకు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి కి, పెద్దలు మన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేణుంబాక విజయసాయి రెడ్డి కి అలాగే మన ప్రియతమ నాయకులు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి కి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారనీ వారు తెలిపారు. మన నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి పెద్దలు విజయసాయి రెడ్డి ని విమర్శించే స్థాయి ప్రతిపక్ష నాయకులకు లేదని ఒంటిచేత్తో శాసించే స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు విజయ సాయిరెడ్డి అని,రాష్ట్రంలో అనేక మంది నాయకులకు ఆయన ఆదర్శనీయుడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల వైసీపీ నాయకులు,జమ్మవరం వైసిపి నాయకులు, కార్యకర్తలు జగనన్న మరియు విక్రమ్ అన్న అభిమానులు పాల్గొన్నారు.


## దర్భగూడెం గ్రామంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 05 (శ్రీచక్ర):**



స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త , భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని జాల పెద్దిరాజు, కలపాల రాము, ఇంగుర్తి రాంబాబు, కొమ్మరపల్లి ప్రకాశం అన్నారు.దళిత వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు దర్భ గూడెం గ్రామం అరుంధతి యువజన సంఘం ప్రెసిడెంట్ మరి వైస్ ప్రెసిడెంట్ ,బాబూ జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి ఆదూరి రాంబాబు, ఇందుర్తి వంశీ, అల్లే సూరి జాల రాజు, అబ్బదాసరి గోపి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి రమేష్, కలపాల పాంచాట, దుర్గారావు, బచ్చ బాలస్వామి, నార్లపాటి వెంకట్రావు, ఇంగుర్తి వెంకటేశు, కంకిపాటి దిలీప్, బచ్చు రాంబాబు, జాలా జగదీష్, కలపాల నరేష్, తగరం రవీంద్ర, జాల కళ్యాణ్,గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న సన్నిధిలో పురందరేశ్వరి





**ద్వారకాతిరుమల ఏప్రిల్ 05(శ్రీచక్ర) :**

చిన్న వెంకన్న దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు అర్చకులు చే వేద ఆశీర్వచనం పొందారు తరువాత ద్వారక తిరుమల గ్రామంలో వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ మార్పుని ఆకాంక్షిస్తున్నారని మే 13న జరిగే ఎన్నికలతో ఆ మార్పు వస్తుందని అలాగే రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న దేశం అభివృద్ధి చెందాలన్న ఎన్డీఏ కుటమీ అభ్యర్థులకు ప్రజలందరూ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నానని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఎండోమెంట్ సిబ్బంది ఎవరైతే ఉన్నారో వారందరినీ ఎన్నికల విధులకు వాడుకోవాలని ప్రభుత్వం భావిస్తుందని అయితే ఉత్తరాయన వచ్చింది ఈ ఉత్తరాయన కాల సందర్భంలో పండుగలు ఎక్కువగా ఉంటాయని ఈ సమయంలో వారిని ఎన్నికల విధులకు వాడుకుంటే దేవాలయాలకు వచ్చే భక్తులు చాలా ఇబ్బంది పడతారని కనుక ఈ విషయాన్ని ఎలక్షన్ కమిటీ కూడా గుర్తించి ఎవరైతే ఎండోమెంట్ సిబ్బంది ఉన్నారో వారిని ఎన్నికల విధులకు వాడకుండా దేవాలయల వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అన్ని సదుపాయాలు సమకూర్చడానికి వారి సేవలు వినియోగించుకోవాలని అభ్యర్థిస్తున్నాను అని ఆమె తెలిపారు.

## జీలుగుమిల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల తనిఖీ కేంద్రం

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 05 (శ్రీచక్ర):**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి గ్రామంలో ఎన్నికల నేపథ్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల తనకి కేంద్రాన్ని ఫారెస్ట్ రేంజ్ అధికారులు ప్రారంభించారు. ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అక్రమ రవాణా జరగకుండా సిబ్బందితో తనిఖీ నిర్వహిస్తున్నామని అలాగే ఎన్నికల నియమాల ప్రకారం రూ.50 వేలకు మించిన నగదును తీసుకెళ్లరాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి అలాగే సిబ్బంది పాల్గొన్నారు

## ఉప్పల్ మ్యాచ్ వీక్షించిన సిఎం రేవంత్

**హాజరైన పలువురు సినీ సెలబ్రిటీలు**

**హైదరాబాద్,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ మైదానంలో సరదాగా ఐపిఎల్ మ్యాచ్ తిలకించారు. పలువురు సెలబ్రిటీలు కూడా మ్యా÷- వీక్షించేందుకు వచ్చారు. ఐపిఎల్ మ్యాచ్లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగే మ్యాచ్ను ఆయన వీక్షించారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేశ్ కూడా ఈ మ్యాచ్ చూసేందుకు శుక్రవారం ఉప్పల్ మైదానానికి వచ్చారు. ఈ క్రమంలో వీరిద్దరు కలిసి మ్యాచ్ను వీక్షిస్తున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.ఉప్పల్ క్రీడా మైదానంలో సీఎం రేవంత్ రెడ్డి సందడి చేశారు. హైదరాబాద్-చెన్నై మధ్య జరుగుతోన్న ఐపీఎల్ మ్యాచ్ను వీక్షించేందుకు ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేశారు. కుటుంబంతో కలిసి ఆయన మ్యాచ్ను తిలకిస్తున్నారు. రేవంత్ రెడ్డిని చూసిన క్రికెట్ అభిమానులు సీఎం.. సీఎం.. అంటూ కేరింతలు కొట్టారు. అలాగే, ప్రముఖ సినీ నటులు చిరంజీవి, వెంకటేశ్, బ్రహ్మానందం, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి, పట్నం సునీతా రెడ్డి పాటు పలువురు ప్రముఖులు మ్యాచ్ తిలకిస్తూ కనిపించారు. మ్యాచ్కు అభిమానులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఇరు జట్ల ఫ్యాన్స్ పోటాపోటీగా తరలి రావడంతో స్టేడియం అంతా ఆరెంజ్, పసుపు రంగులమయమైంది. కాగా సీఎం రేవంత్ రెడ్డి రోజువారీ కార్యక్రమాల్లో చాలా చాలా బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. క్షణం తీరికలేని షెడ్యూల్ ఉంటుంది. అయితే ఐపీఎల్లో కీలక జట్టు అయిన చెన్నై సూపర్ కింగ్స్తో సన్రైజర్స్ తలపడుతున్న నేపథ్యంలో కాస్త ఆట విడుపుగా రేవంత్ రెడ్డి క్రికెట్ మ్యాచ్ను చూస్తున్నారు. కాగా సీఎంలు ఐపీఎల్ మ్యాచ్లను ప్రత్యక్షంగా వీక్షించడం ఇదే తొలిసారి కాదు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఐపీఎల్ మ్యాచ్లను వీక్షించిన విషయం తెలిసిందే. గతేడాది తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అయితే చెన్నై ఆటగాళ్లను ప్రత్యక్షంగా కలిసి మాట్లాడారు కూడా. ఎంఎస్ ధోనీతో అయితే కుటుంబ సభ్యులంతా కలిసి ఫొటోలు కూడా దిగిన విషయం తెలిసిందే.

## చిన శంకర్లపూడిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సతీమణి వెంకటలక్ష్మి ఎన్నికల ప్రచారం



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**


ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు సతీమణి వరుపుల వెంకటలక్ష్మి ప్రత్తిపాడు మండలం చిన శంకర్లపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పార్టీ బలోపేతానికి ఇంటింటికి తిరుగుతూ కాకినాడ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ,ప్రత్తిపాడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావుని అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలో స్థానిక కనక దుర్గా అమ్మవారి ఆలయం నుండి ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చినశంకర్లపూడి గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు నాగమణి దంపతులు, మరియు గ్రామ ఎంపిటిసి పిల్లా కొండలరావు, (చిన్నా),ఉపసర్పంచ్ పిల్లా లోవబాబు,పిల్లా కన్నరావు, గాబు బాలయ్య,పిడుగు సత్యనారాయణ,బండి సుబ్బారావు,ఏపూరి సత్యనారాయణ,పొద్రు అర్జునుడు,గజ్జల లోవరాజు, గజ్జల భీమరాజు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వైసిపి నేత, మాజీ ఎంపీటీసీ నాగేశ్వర్రావు మృతి

**కాజులూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**



కాజులూరు మండలం దూడలగరువుకు చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, చేదువాడ, తిప్పరాజుపాలెం మాజీ ఎంపీటీసీ ముదుకు నాగేశ్వర్రావు (63) రోడ్డు ప్రమాదనికి గురై మృతి చెందారు. సంఘటనకు సంబందించి స్థానికులు, గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శు



క్రవారం నాగేశ్వర్రావు కాజులూరు వెళ్లి తన బైక్లో పెట్రోల్ పోయించుకుని తిరిగి వస్తున్నారు. తమ స్వగ్రామం దూడలగరువు వద్దకు వచ్చే సరికి అయితపూడికి వెళ్ళుతున్న ఒక వ్యక్తి మద్యం సేవించి బైక్పై వేగంగా వస్తూ నాగేశ్వర్రావుని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో నాగేశ్వర్రావుకు తీవ్రగాయాలపాలై అపస్మారక స్థితికి చేరుకున్నారు. స్థానికులు గమనించి కుటుంభ సభ్యులకు సమాచారమందించగా వారు వచ్చి 108 అంబులెన్సులో రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే నాగేశ్వర్రావు మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. మృతుడు నాగేశ్వర్రావుకి ముగ్గురు కుమారులు ఉన్నారు. బార్య ఐదు సంవత్సరాల కిత్రం మృతి చెందారు. గొల్లపాలెం పోలీస్టేషన్ ఎస్సై ఎం తులసీరామ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డాక్టర్ బాబు జగజ్జివన్ రావు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**ఒంగోలు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని, పురస్కరించుకొని స్థానిక నెల్లూరు బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించిన ,జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్.

# జగనన్న హయాంలో.. ప్రజలవద్దకే సంక్షేమ పాలన !

- **వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్**

**కాజులూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**



రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థతో ప్రజల వద్దకే సంక్షేమ పాలనతో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరిందని రామచంద్రపురం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. కాజులూరు మండలంలోని ఆంద్రంగిలో శుక్రవారం వైఎస్సార్సీపీ నాయకులు ఇంటింట పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కార్యాలయంలో చేయించుకోవలసిన ఏ చిన్న పనికైనా ప్రజలు జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ముఖ్యమంత్రి జగనెమ్మోహన్రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అన్ని శాఖల అధికారులను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచారన్నారు. ప్రభుత్వం నుంచి జరగాల్సిన ప్రతీపని వలంటీర్ల ద్వారా సచివాలయ ఉద్యోగులే ప్రజల వద్దకు వచ్చి పూర్తిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తూ గత తెలుగుదేశం హయాంనుంచి పాతుకుపోయిన దళారీ వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చెల్లుచీటి పలికారన్నారు. గత పాలనలో అరకొరగా వచ్చే ప్రభుత్వ పథకాలు సైతం జన్మభూమి కమిటీ సిఫార్సుల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకే ఇచ్చేవారని సామాన్యులకు న్యాయం జరగాలంటే దళారుల చుట్టు తిరగాల్సి వచ్చేదన్నారు.అయితే జగనన్న ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలనీ పారదర్శకంగా అమలుచేస్తున్నారని పార్టీలు, వర్గవిబేదాలకు తావివ్వకుండా ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా వివిద పథకాల లబ్ధి మొత్తం నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలలో జమౌతుందన్నారు. అవ్వా, తాతలకు, వికలాంగులకు వలంటీర్లు ద్వారా పించను సొమ్ములు, రేషన్ బియ్యం నేరుగా వారి ఇళ్లకే అందిస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వస్తే గత పాలన విదానాలే అమలు చేస్తామని తమ కార్యకర్తలు చెప్పిన వారికే పథకాలు ఇస్తామని టిడిపీ నేత లోకేష్ బహిరంగంగా ప్రకటించటం వారి నికంకుశ దోరనికి అందంపడుతుందన్నారు. అధికారంలోనికి రాకుండానే ఎన్నికల కమీషన్ నిబంధనలను అడ్డం పెట్టుకుని అవ్వా, తాతలకు పెన్షన్లకు ఆటంకాలు కలిగించారన్నారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుని రానున్న ఎన్నికలలో టిడిపీ కూటమికి తగిన గుణపాటం. చెప్పాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెదిరెడ్డి నాగసుజాత, ఎంపీటీసి మట్టా వెంకటరమణమ్మ, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి చలివేంద్రం ను ప్రారంభించిన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



**ఒంగోలు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

ఎండలు పెరుగుతున్నందున శరీరం డిహైడ్రేషన్ కు గురికాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ .ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. ఇందుకోసం మంచినీరు ఎక్కువగా తాగాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ యంత్రాంగం నిర్వహణలో ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ప్రారంభించారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లా వ్యాప్తంగానూ చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రీమతి.ఆర్.శ్రీలత, కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగజ్జివన్ రావు జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సమాజ్ వాది పార్టీ కొండపి నియోజకవర్గ అభ్యర్థి వంగిపురం కార్తీక్ రాజు

**ఒంగోలు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**



భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని, పురస్కరించుకొని, ఆయన విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించి, మాట్లాడుతూ జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు.అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించాడు. సమావేశంలో వెంకటేష్ ,రవి ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ

**చీరాల, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**



స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో భారత దేశానికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని చీరాల పట్టణంలోని కామధేను కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ.....బాబు జగ్జీవన్ రామ్ ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారని అన్నారు. అంటరాని తనం నిర్మూలన కోసం, వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం అని కొనియాడారు. దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం,రాజ్యాధికారం కోసం ఆయన పోరాడాడని అన్నారు. 1946 లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక కేబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి పదవి పొందారని అన్నారు. దేశానికి ఉప ప్రధానిగా కూడా పని చేసి ఎంతో మంది మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జిలాని భాష,షేక్ రబ్బానీ,షేక్ బాజి,షేక్ అబ్దుల్ ఖాజా,షేక్ ఇబ్రహీం,షేక్ నన్నే,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగజ్జివన్ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ...

**ఒంగోలు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**



స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం చీమకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ శ్రీ ఆర్. గోపాల క్రిష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో మే 13వ తేదీన జరిగే పోలింగ్ సందర్భంగా ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించడం లో భాగంగా ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్ లో జాయింట్ కలెక్టర్ శ్రీ గోపాల క్రిష్ణ సెల్ఫీ దిగారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. 18 సంవత్సరాల నుండి 21 సంవత్సరం వయస్సు గల యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో యువతీ యువకులు ఓటు హక్కు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. యువతీ యువకులు సెల్ఫీ పాయింట్లు వద్ద సెల్ఫీ తీసుకోవాలన్నారు.

# నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో ఈశ్వర్ రెడ్డి నగర్ ప్రజలు 50 కుటుంబాలు చేరిక

**టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి**

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

ఈశ్వర రెడ్డి నగర్, పెన్నా నగర్ అభివృద్ధి టిడిపి హయాంలోనే అని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజులరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సోములవారిపల్లె పంచాయితీ పరిధిలోని ఈశ్వర్ రెడ్డి నగర్ లో ఎమ్మార్పీఎస్ బాలయ్య ఆధ్వర్యంలో దాదాపు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరదరాజుల రెడ్డి, నంద్యాల కొండారెడ్డి, కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వరదరాజులరెడ్డి మాట్లాడుతూ తాను ఎప్పుడ కార్యకర్తలకు అండగా ఉంటానని, వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈశ్వర్ రెడ్డి నగర్, పెన్నా నగర్ లు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివృద్ధి పేరుతో కోట్లు దోచుకుంటున్నాడని ఆయన విమర్శించారు. అభివృద్ధి జరిగింది రాచమల్లు, ఆయన కుటుంబ సభ్యులు, ఆయన అనుచరులకేనని ప్రొద్దుటూరు పట్టణంలో కాదన్నారు. ఈ అవినీతి ఎమ్మెల్యే రాచమల్లుకు బుద్ధి చెప్పాల్సింది ప్రొద్దుటూరు ప్రజలే అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్తియార్, సుధాకర్ రెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, పెద్ద గంగయ్య, చిన్న గంగయ్య, వంశీ, శివకుమార్, బాలకృష్ణ, అక్కమ్మ, లక్ష్మి పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# పింఛన్దారుల ఆగ్రహం చంద్రబాబుకు తప్పదు

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

రానున్న సార్వత్రిక ఎన్నికలలో పింఛన్ దారుల అగ్రహారం చంద్రబాబుకు తప్పదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్ ను వారికి చాలా దూరంలో గుడిలోనో, బడి లోనో పంచుతూ వేలిముద్రలు పడలేదనో, మరో కారణం చేతనో పలుమార్లు తిప్పి కాలయాపన చేస్తూ అందించే వారని, ఇందులో పింఛన్ దారుల కష్టాలు గమనించిన జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాగానే వలంటీర్ల వ్యవస్థ తీసికొని వచ్చి ప్రతినెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే అందిస్తున్నారని, ఈ విధానంతో గత 4 సంవత్సరాలుగా పింఛన్ దారులు ఆనందంగా వున్నారని వివరించారు. కానీ ఎన్నికల తరుణంలో వలంటీర్లు పింఛన్ అందిస్తే తనకు ఓట్లు పడవని ఆలోచించిన చంద్రబాబు కోర్టు ను ఆశ్రయించి, ఈసీ ద్వారా పింఛన్ ను సచివాలయాల ద్వారా పంపిణీ చేసేలా ఆదేశాలు జారీ చేయించారని విమర్శించారు. దీని వలన పింఛన్ దారులు ఇబ్బందులకు గురయ్యారని, వారంతా జగన్ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించేందుకు కృషి చేస్తారన్నారు. జగన్ తిరిగి ముఖ్యమంత్రి కాగానే తొలి సంతకం వలంటీర్ల వ్యవస్థ గురించి అని తెలపడం ఆనందకరమైన విషయమన్నారు. కేవలం ఎన్నికల తతంగం జరిగే ఈ రెండు నెలలు మాత్రమే పింఛన్ దారుల కష్టాలని వివరించారు.

# గ్రామాభివృద్ధి కోసం అందరితో కలిసి పోరాడుతా

- టిడిపి సీనియర్ నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి









**కొట, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

గ్రామ అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా అందరితో కలిసి మెలిసి పోరాడతానని తిన్నెలపూడి గ్రామానికి చెందిన స్వర్గీయ సీనియర్ టిడిపి నాయకులు గండవరం.రవీంద్రారెడ్డి తనయురాలు గండవరం సుష్మా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని తిన్నెలపూడి గ్రామ పంచాయతీ పరిధి సమీపంలో ఉన్న వెంకన్నపాలెం నుండి తిన్నెలపూడి గ్రామానికి వెళ్లే సీసీ రోడ్డు ప్రక్కనే వెంకన్నపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మట్టిని జేసీబీ,ట్రాక్టర్ ల సాయంతో తొలగిస్తున్న నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న సీనియర్ టిడిపి నాయకురాలు గండవరం. సుష్మా రెడ్డి,సుధీర్ రెడ్డి,తిన్నెలపూడి గ్రామస్థులు మూకుమ్మడిగా సంఘటన స్థలానికి చేరుకుని రోడ్డు ప్రక్కనే మట్టిని తొలగిస్తున్న వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిని అడ్డుకోవడం జరిగింది. సంఘటన స్థలంలో కాసేపు ఇరువురి మధ్య వాదోపవాదనలు జరిగాయి. అనంతరం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి చేసిన తప్పుని సమర్థించుకొని మరలా ఆ మట్టిని రోడ్డుకి అండగా వేయడం జరిగింది.దీంతో తిన్నెలపూడి గ్రామస్తులు వెనుతిరిగారు.జేసీబీ సాయంతో మట్టిని ఎక్కువగా తొలిగించడంతో విద్యుత్ స్థంబాలు కూడా పడిపోయేస్థితిలో ఉన్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.అనంతరం గండవరం.సుష్మా రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా తిన్నెలపూడి గ్రామ అభివృద్ధి కోసం తగ్గేదే లేదంటూ ధ్వజమెత్తారు. తిన్నెలపూడి గ్రామస్థులు సంతోషంగా ఉండటమే తమ అభిప్రాయం అన్నారు. ప్రస్తుతం ఇప్పుడు జరిగిన సంఘటన గ్రామ సమస్య కాబట్టి తక్షణమే పరిష్కరించడానికి ఇక్కడకు రావడం జరిగిందన్నారు. అంతేకాకుండా వెంకన్నపాలెం నుండి తిన్నెలపూడి గ్రామానికి వెళ్లడానికి రోడ్డును గతంలో తమ తండ్రి స్వర్గీయ గండవరం.రవీంద్రా రెడ్డి ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గండవరం.సుష్మా రెడ్డి,సుధీర్ రెడ్డి,తిన్నెలపూడి గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోట ప్రభుత్వ ఆసుపత్రి లో రేడియోగ్రాఫర్ (ఎక్సరే మిషన్)లేక ఇక్కట్లు....!

- గతంలోనే ఆసుపత్రులు ఎంతో మేలు... ప్రస్తుతం ఆసుపత్రుల్లో మధ్యాహ్నం నుండి డాక్టర్లే కరవు
- ఫ్రాక్చర్ లతో వచ్చే పెషేంట్ లకు ఆసుపత్రిలో చుక్కెదురు

**కోట, ఏప్రిల్ 5(శ్రీచక్ర) :**

పేషేంట్లు కు ఏదైనా ఫ్రాక్చర్ అయితే తక్షణమే ఎక్సరే తీసుకునే పరిస్థితి లేదు... ఇలాంటి ఎక్సరేలు తీసుకోవాలంటే బయట ఎక్సరే మిషన్ లకు వెళ్లి తీసుకురావాల్సిందే... ఈ సంఘటన కోట ప్రభుత్వ ఆసుపత్రి లో చోటు చేసుకుంది..కోట మండలంలోని కోట ప్రభుత్వ ఆసుపత్రిని ఇటీవలనే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నూతనంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించడం జరిగింది. అయితే ఏమీ ఉపయోగం అంటున్న పలువురు పెషేంట్ లు. ఏదైనా చిన్న ఫ్రాక్చర్ అయ్యి కోట ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళితే రేడియోగ్రాఫర్ (ఎక్సరే మిషన్)లేకపోవడంతో అనేకమంది పెషేంట్ లు వెనుదెరుగక తప్పడం లేదనే చెప్తున్నారు.అయితే ఇంకొక విచిత్రమైన విషయం ఏమిటంటే ఆసుపత్రి లో రేడియోగ్రాఫర్ (ఎక్సరే మిషన్)లేనప్పటికి రేడియోగ్రాఫ్ మెన్ ఉద్యోగి ఉంటూ నెలకు 20 వేల రూపాయలు తీసుకుంటున్నాడు.రోజూ వస్తాడు... పోతాడు అంతే నెలకు జీతం తీసుకుంటున్నారు.అయితే ఎంతోమంది పెషేంట్ లు వచ్చి డాక్టర్ లు వద్ద చూపించుకుని ఏదో తూతూమంత్రంగా మందులు తీసుకోక తప్పడం లేదని పలువురు వాపోతున్నారు.కొంతమంది అయితే బయటకు వెళ్లి ఎక్సరేలు తీసుకుని వస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నీ వసతులు ఉన్నప్పటికీ ఇలాంటి ఎక్సరే మిషన్లు లేకపోవడంతో ఎంతోమంది పెషేంట్ లు ప్రవేటు ఆసుపత్రిలకు వెళ్లి అత్యధికముగా డబ్బులు ఖర్చు పెట్టుకుని ఇంటికి వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పై స్థాయి అధికారులు పట్టించుకుని తక్షణమే కోట ప్రభుత్వ ఆసుపత్రిలో రేడియోగ్రాఫర్ (ఎక్సరే మిషన్) ను ఏర్పాటు చేయాలనీ కోట ప్రజలు కోరుకుంటున్నారు.

# పింఛన్లు ఇవ్వలేని నిస్సహాయ స్థితిలో వైసీపీ ప్రభుత్వం జనసేన నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్




**గూడూరు రూరల్, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

పింఛన్లు ఇవ్వలేని స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్ అన్నారు.వాలంటీర్లు లేకుండా సామాజిక పింఛన్లు పంచలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగుతున్నందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి సిగ్గు పడాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు అన్నారు. గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వైసిపి ప్రభుత్వం విధివిధానాలలో లోపాలని సరిదిద్దే క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలని జనసేన - బిజెపి - టిడిపి కూటమికి ఆపాదించడం దారుణమన్నారు. జరగబోయే ఎన్నికల్లో మరలా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే దురుద్దేశంతో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గపు ఆలోచనలని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తండ్రి వైఎస్ మరణాన్ని అటు తర్వాత కోడి కత్తి, వివేకానంద రెడ్డి హత్య సంఘటనలను ఎన్నికల సమయంలో వాడుకోవడం జగన్ కు అలవాటేనన్నారు. ఒకవైపు లబ్ధిదారులకు పింఛను డబ్బులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేదని, మరోవైపు సరైన యంత్రాంగం లేక నిస్సహాయ స్థితిలో వైసిపి ప్రభుత్వం పాలన సాగుతుంటే పింఛన్ల విషయంలో లబ్ధి పొందాలని శవ రాజకీయాలు చేస్తున్న జగన్ కు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, ఉపాధ్యక్షులు విజయ్, కార్యదర్శి అవినాష్, వసంత్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం ఆలోచించే వైసీపీ ప్రభుత్వాన్ని వారే తిరిగి గెలిపించనున్నారు

- వైసీపీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

పేద ప్రజల కోసం ఆలోచించే వైసీపీ ప్రభుత్వాన్ని వారే తిరిగి గెలిపించనున్నారని వైసీపీ ప్రొద్దుటూరు శాసనసభ అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి, తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు ఎన్నికల ప్రచార నిమిత్తం గోపవరం పంచాయితీకి విచ్చేయగా, వారికి జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, సర్పంచ్ గద్ద మోష, మాజీ సర్పంచ్ దేవి ప్రసాదరెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటి ప్రచారంలో పేద ప్రజలు అధికంగా ఉన్న పంచాయితీలో ప్రజలంతా ఏకపక్షంగా వైసీపీ కే మద్దతు తెలుపుతున్నారని వివరించారు. మరొకమారు తనకు ఎమ్మెల్యేగా, ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, మాజీ కౌన్సిలర్ అగ్గారపు శ్రీనివాసులు, సీనియర్ వైసీపీ నాయకులు కొండయ్య, వార్డు మెంబర్లు మధు, సిద్దయ్య, వెంకట్, ఎంపీటీసీ భూషణ్ రవి, మాజీ ఉప సర్పంచ్ రాఘవ, ఎంపీటీసీలు మహేష్, దస్తగిరి రెడ్డి, సీనియర్ నాయకులు వేమారెడ్డి, వార్డు మెంబరు ఆదిరెడ్డి, వైసీపీ నాయకులు వెంకట రాముడు, మాజీ వార్డు మెంబర్ మేరీ, వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కకార్యకర్తలు పాల్గొన్నారు.

# రోజురోజుకు వాలంటీర్లు రాజీనామా

**కోట, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని కోట సచివాలయాలకు చెందిన 8 మంది వాలంటీర్లు శుక్రవారం కోట ఎంపీడీవో శంకరయ్యకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కోట మండలంలో కోటలో మూడు సచివాలయాల్లో 48 వాలంటీర్లు ఉండగా ఇప్పటివరకు 33 మంది వాలంటీర్లు రాజీనామా చేయడం జరిగింది. అదేవిధంగా కొత్తపట్నం పంచాయతీ సచివాలయంలో కూడా 14 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఇప్పటివరకు మండల స్థాయిలో 46 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు కోట ఎంపీడీవో శంకరయ్య తెలియజేశారు.



## గూడూరు మండలం వైసీపీ మాజీ ఎంపీటీసీ మరియు 30 కుటుంబాలు టిడిపిలో చేరిక

- ప్రజాగళం యాత్ర- సూపర్ 6 పథకాలు ప్రచారంలో భాగంగా



**గూడూరు, ఏప్రిల్ 5 (శ్రీచక్ర) :**

గూడూరు మండలం కుందకూరు,నెర్నూరు పంచాయతిల నందు మండల నాయకులు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ నిరంకుశ పాలన గురించి తెలుపుతూ, అధికారంలోకి వస్తే ఉమ్మడి కూటమి అందించబోయే సూపర్ -6 పథకాలు గురించి తెలుపుతూ జోరుగా ప్రచార కార్యక్రమంలో పాల్గొని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని డాక్టర్ శ్రీ పాశిం సునీల్ కుమార్ మాజీ శాసన సభ్యులు %ం% నియోజకవర్గ అభ్యర్థి కుందకూరు పంచాయతీ నందు గ్రామస్థులు,స్థానిక నాయకులు వెంకటేశ్వర్లు రాజు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటి టికీ తిరుగుతూ బాబు గ సూపర్ 6 పథకాలు గురించి తెలిపారు.పంచాయతీ నందు 65 లక్షల రూపాయలతో 13 సీసీ రోడ్లు వేశాం ఒక అంగన్వాడీ భవనం, స్మశాన వాటిక నిర్మించాము చంద్రన్న భీమా కింద 5 మందికి 1.50 లక్షలు అందించాము నెర్నూరు పంచాయతీ నందు స్థానికులు బాలకృష్ణ రెడ్డి,బుజ్జా నాగేశ్వర రావు, మీరయ్య, శీనయ్య మరియు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు పంచాయతీ నందు గత టీడిపి ప్రభుత్వంలో 1 కోటి 98 లక్షల రూపాయలతో 16 సిసి రోడ్లు, కల్వర్ట్, డ్రైన్స్ నిర్మించాము.చంద్రన్న భీమా కింద 6 మందికి 5 లక్షల 60 వేలు అందించాము సీఎంఆర్ఎఫ్ కింద పేదలకు 5 లక్షల 17 వేల రూపాయలు అందించాము టిడిపి ప్రభుత్వం హయంలో జరిగిన అభివృద్ధి తప్ప ఇక్కడ ఒక్క అభివృద్ధి పని జరగలేదు రేపు పల్లెలు బాగుండాలంటే చంద్రన్న రావాలని అన్నారు ప్రచార కార్యక్రమంలో నెర్నూరు నందు వైసిపి చెందిన మాజీ ఎంపీటీసీ గట్టొలు శ్రీనివాసులు గారిని,మరియు వారితో పాటు 30 కుటుంబాల వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి ,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,దుద్దా రాఘవ రెడ్డి,రాధాకృష్ణ రెడ్డి,అల్లూరు కరుణాకర్ రెడ్డి,మట్టం శ్రావని రెడ్డి,యల్లసిరి శ్రీనివాసులు రెడ్డి,పల్లంపర్తి మధురెడ్డి,లక్కు కృష్ణా రెడ్డి,ముమ్మడి అమరేంద్ర,మారుబోయిన దామోదర్,మండల నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభాస్‌తో దిశాపటాని సెల్ఫీ



## పాన్ ఇండియా స్టార్ ప్రభాస్

కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కల్కి 2898 ఏడీ'సైన్స్ ఫిక్షన్ జానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి మహానటి సినిమా ఫేమ్ నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా భారతీయ పురాతన ఇతిహాసం మహాభారతం కాలం నుంచి ప్రారంభమై 2898 సంవత్సరంతో పూర్తయ్యే స్టోరీతో ఈ మూవీ రానుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. కాగా ఇటీవల చిత్ర యూనిట్.. ప్రభాస్ అండ్ దిశా పటానీపై ఒక సాంగ్ చిత్రీకరణకోసం ఇటలీ వెళ్లారు. ఇటలీలోని ఓ ఐలాండ్‌లో ప్రభాస్, దిశాపటానీపై వచ్చే రొమాంటిక్ సాంగ్ తెరకెక్కిస్తున్నారు. ఇక ఆ షూటింగ్ సెట్స్ నుంచి మూవీ టీం, టెక్నికల్ వర్కింగ్ ఫోటోలు కొన్ని వచ్చి ఇప్పటికే వైరల్ అయ్యాయి. అయితే ఈ పాటకు సంబంధించి షూటింగ్ కంప్లీట్ అయ్యినట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి తాజాగా ఆ షూటింగ్ లోకేషన్‌లో ఉన్న ఫొటోలను దిశా దిశాపటానీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలలో ప్రభాస్‌లో సెల్ఫీ కూడా దిగింది దిశాపటానీ. దీనితో పాటు ఇటలీలోని అందమైన లోకేషన్ ఫొటోలను తన ఇన్‌స్టాలో పంచుకుంది ఈ భామ. కాగా ప్రస్తుతం ఈ సెల్ఫీ ఫోటో నెట్టింట వైరల్ అవుతోంది.

# పాత సినిమాలకు కొత్త అతుకులు

### అంతగా కనెక్ట్ కాలేకపోయిన ఫ్యామిలీస్టార్

విజయ్ దేవరకొండకి ఒక పెద్ద బ్రేక్ వచ్చి చాలా సంవత్సరాలు అవుతోంది. అటువంటి సమయంలో ఇప్పుడు ఈ 'ది ఫామిలీ స్టార్' సినిమా విడుదలైంది. దీనికి పరశురామ్ దర్శకుడు, మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటించింది. దిల్ రాజు, శిరీష్ సోదరులు నిర్మాతలు. గోపి సుందర్ సంగీతం అందించారు. ఈ సినిమా శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యింది. గోవర్ధన్ (విజయ్ దేవరకొండ) ఒక మధ్యతరగతి కుటుంబంలో ఆఖరివాడు. ఇద్దరు అన్నయ్యలు, వదినలు, వాళ్ళ పిల్లలు, బామ్మ, ఇలా ఒక మధ్యతరగతి కుటుంబంలో చిన్నవాడైన గోవర్ధన్ కుటుంబాన్ని తన భుజస్కందాలపై నడిపిస్తూ వుంటారు. ఎప్పుడూ ఎక్కడ అదా చెయ్యాలి, ఎలా డబ్బులు అదా చేయొచ్చు అని చూస్తూ ఉంటాడు. ఒక అన్నయ్య ఎప్పుడూ తాగుతూ మద్యం నడిపే దుకాణదారుడితో గొడవపడుతూ ఉంటాడు. అన్నయ్య పిల్లల స్కూల్ ఫీజులు, వాళ్ళ అవసరాలు అన్నీ గోవర్ధన్ చూసుకుంటూ సంపాదనలో అన్నీ జాగ్రతగా ఖర్చు పెడుతూ ఉంటాడు. అలాగే తన కుటుంబసభ్యులని ఎవరైనా ఏమైనా అన్నా ఊరుకునే మనస్తత్వం కూడా కాదు గోవర్ధన్ ది, ఎదురుతిరిగి తగిన బుద్ధి చెపుతూ వుంటాడు. అలాంటి సమయంలో ఆ ఇంట్లోకి వస్తుంది ఇందు (మృణాల్ ఠాకూర్) అనే అమ్మాయి. గోవర్ధన్ ఉంటున్న ఇంట్లోనే మేడ మీద ఒక గది ఖాళీగా ఉంటే అద్దెకి దిగుతుంది. గోవర్ధన్ మొదట్లో ఆమెని వ్యతికేరించినా, మెల్లగా ఆమె చేస్తున్న పనులు నచ్చి ఆమెతో ప్రేమలో పడతాడు, పెళ్లి కూడా చేసుకుందాం అనుకుంటాడు. అదే సమయంలో ఆమె గోవర్ధన్ మీద ఒక థీసిస్ రాస్తుంది, అది తను చేసే మధ్యతరగతి కుటుంబం గురించిన రీసెర్చ్ అని యూనివర్సిటీ లో సబ్మిట్ చేస్తుంది. అందులో గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబం గురించిన వివరాలు అన్నీ ఉంటాయి. గోవర్ధన్ ఆ పుస్తకం చదివి తన కుటుంబాన్ని మొత్తం రోడ్డుమీదకు ఇందు తీసుకువచ్చిందని, ఆమెని అసహ్యించుకుంటాడు. మధ్య తరగతి కుటుంబం అంటే పస్తులుండే కుటుంబం కాదని, తలుచు కుంటే మేము కూడా సంపన్నులం కాగలమని చూపిస్తాడు. వెంటనే తనకి ఇంతకు ముందు ఆఫర్ ఇస్తామన్న ఒక పెద్ద వ్యాపారవేత్త (జగపతి బాబు) దగ్గరికి వెళ్లి తాను ఇప్పుడు ఆ జాబ్ తీసుకుంటానని ప్రాధేయపడితే అతను గోవర్ధన్ కి ఆ జాబ్ ఇస్తాడు, అలాగే రెండు



సంవత్సరాల జీతం అడిగితే అది కూడా ముందే ఇస్తాడు. తాను మధ్యతరగతి కుటుంబం కాదని, ధనవంతుల కుటుంబం అని ఇందుకు చెప్తాడు, ఆమె మీద ద్వేషం పెంచుకుంటాడు. ఇంతకీ ఈ ఇందు అనే అమ్మాయి ఎవరు? ఆమె నిజంగానే గోవర్ధన్ మధ్యతరగతి కుటుంబాన్ని వీధిలోకి లాగడం కోసమే థీసిస్ రాసిందా? ఆ వ్యాపారవేత్త గోవర్ధన్ అడగగానే వుద్యోగం, జీతం ఇచ్చి ఎందుకు పెట్టుకున్నాడు? గోవర్ధన్, ఇందు మళ్ళీ కలిసారా? వాళ్ళు పెళ్లిచేసుకున్నారా? తరువాత ఏమైంది, గోవర్ధన్ జీవితం ఎటువంటి మలుపులు తిరిగాయన్నదే 'ది ఫామిలీ స్టార్' సినిమా కథ. దర్శకుడు పరశురామ్ మంచి రచయిత. అతని ముందు సినిమాలు చూస్తే అవన్నీ అర్థం అవుతాయి. అతను, విజయ్ దేవరకొండ కాంబినేషన్ లో ఇంతకు ముందు వచ్చిన 'గీత గోవిందం' చాలా పెద్ద హిట్ అయిన సినిమా. ఇప్పుడు మళ్ళీ ఈ ఇద్దరూ ఒకటై ఈ 'ది ఫ్యామిలీ స్టార్' సినిమాతో రావటంతో ఈ సినిమాపై అంచనాలు పెరిగాయి. స్వతహాగా సమాజం, కుటుంబ విలువలు ఇలాంటి వాటి గురించి పరశురామ్ ఇంతకు ముందు సినిమాలలో బాగా చెప్పగలిగాడు, ఈ 'ది ఫ్యామిలీ స్టార్' కూడా మధ్యతరగతి కుటుంబానికి చెందిన కథ అని ముందుగా చెప్పడంతో కొంచెం ఆసక్తి పెరిగింది. మధ్య తరగతి కుటుంబంలోకి ఒక ధనవంతురాలు/ ధనవంతుడు సాధారణ మనిషిలా వచ్చి ఆ కుటుంబలో ఒక సభ్యుడిగా మారిపోయి, ఆ కుటుంబాన్ని వాళ్ళకి తెలియకుండా ఆదుకుంటూ ఉండటం, ఆ తరువాత ఒక చిన్న సంఘటనతో వాళ్ళిద్దరిమధ్య తేడాలు రావటం మళ్ళీ కలుసుకోవటం. ఇలాంటి సినిమాలు చాలానే వచ్చాయి, ఇక్కడ పరశురామ్ కూడా అలాంటి ఒక పాత కథనే ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునికంగా చెప్పాలని అనుకున్నాడు. ఇందు అనే అమ్మాయి ఆ ఇంట్లోకి రావటం, ఆమెతో గోవర్ధన్ ప్రేమలో పడటం, ఆమె ఈ కుటుంబం గురించి రీసెర్చ్ చేసి థీసిస్ రాయటం, వాళ్ళిద్దరి మధ్యలో మళ్ళీ చిన్న తేడాలు రావటం వరకు బాగానే వుంది. అయితే ఇక్కడే పరశురామ్ కొంచెం కథ మీద దృష్టి పెట్టలేదు అనిపిస్తోంది. ఎందుకంటే రెండో సగం మొదట్లో వచ్చే ఈ అమెరికా సన్నివేశాలన్నీ ప్రేక్షకుడికి చాలా బోర్ ఫీలవటమే కాకుండా, అవన్నీ వేరే కథలా అనిపిస్తుంది. రెండో సగం అంతా దానిపైనే ఉండటం అదీ సాగదీసినట్టుగా అనిపిస్తుంది. సినిమాకి ఆయువుపట్టు అయిన పతాక సన్నివేశం కూడా దర్శకుడు అంత బాగా తీయలేదు అన్నట్టుగా అనిపిస్తుంది. ఇక నటీనటుల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ మధ్యతరగతి కుటుంబంలో బాధ్యతలు మోసే అబ్బాయిగా చాలా బాగా చేసాడు. 'గీత గోవిందం' సినిమా తరువాత అటువంటి పాత్రలాగే ఇది కూడా కొంచెం వుంది అనిపిస్తుంది. విజయ్ మంచి ప్రతిభ గల నటుడు తనకిచ్చిన పాత్రల్లో ఇమిడిపోతాడు, ఇందులో కూడా అలానే గోవర్ధన్ పాత్రలో ఇమిడిపోయాడు. కానీ కథ బలంగా లేనప్పుడు అతనుమాత్రం ఏమి చేస్తాడు. ఇక మృణాల్ ఠాకూర్ పాత్ర అంత బలంగా లేదు, అదీ కాకుండా విజయ్, మృణాల్ మధ్య ఆ కెమిస్ట్రీ అంతగా వర్కవుట్ కాలేదు అనిపిస్తుంది. రెండో సగంలో వెన్నెల కిశోర్ వస్తాడు, అతని కామెడీ చూసి చూసి మరీ బోర్ అయిపోయింది. ఏ సినిమాలో చూసిన అదే వినోదం, అవే సన్నివేశాలు అతనివి అనిపిస్తుంది. 'ది ఫామిలీ స్టార్' అనే సినిమా మధ్య తరగతి కుటుంబానికి సంబందించిన కథ అని చెప్పినా, ఆ కుటుంబంలో జరిగే సంఘర్షణలని బలంగా దర్శకుడు పరశురామ్ చూపించలేకపోయాడు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**